క్లుప్తంగా

11 నుంచి గ్రామ దేవతల ఉత్సవాలు

కొల్లాపూర్: పట్టణంలో ఈ నెల 11వ తేదీ నుంచి గ్రామదేవతల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. 11 న కోటమైసమ్మ బోనాలు, 12వ తేదీ నుంచి ఐదు సోమవారాలు పోషమ్మ దేవత బోనాలు, 13వ తేదీ నుంచి ఐదు మంగళవారాలు ఈదమ్మ దేవత బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. 20న ఈదమ్మ జాతర షిడే మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిధుల మంజూరుపై హర్షం

కొల్లాపూర్: నియోజకవర్గ కేంద్రంతోపాటు, కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల్లో సీసీ రహదారుల నిర్మాణాల కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10.96 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కొల్లాపూర్ మండలానికి రూ.2 కోట్లు కేటాయించారు. నిధులు మంజూరుపై మాజీ జెడ్పీటీసీ హన్మంతునాయక్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి రఘుపతిరావ్‌లు హర్షం ప్రకటించారు. నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

అల్పాహారం ప్రారంభం

తాడూరు: మండలంలోని అల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహాయ సహకారాలతో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించామని హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి రోజు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దాతలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి రంగ నిర్మల రెండు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం విషయం తెలుసుకున్న అచ్చంపేట పద్మశాలి సంఘం సభ్యులు రూ. 25 వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిశోర్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి శకుంతల, రవీందర్, సుధాకర్, రాములు, శివ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఎనజిక్ కంపెనీ ఇండిపెండెంట్ డ్రిస్టిబ్యూటర్ కార్యాలయంలో ఈ నెల 8న తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్ మహమ్మద్ ఫక్రుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

సామూహిక గీతాలాపన



బల్మూర్: మండలంలోని కొండనాగులలో బుధవారం రాష్ట్ర గేయాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు సామూహికంగా ఆలపించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రామచంద్రం, ఇంటర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శోభారాణి, హెచ్‌ఎం విష్ణుమూర్తి, రామకోటి, చంద్ర శేఖర్, రవి, ఈశ్వర్‌లాల్ పాల్గొన్నారు.

గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. బుధవారం పలు గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు సమ్మె, బంద్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరమాండ్ల శంకరయ్య, కార్మికులు బాలస్వామి, నిరంజన్, మణెమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

లింగాల: మండలంలోని వేరు వేరు గ్రామాలలో అగ్ని ప్రమాదాలు సంభవించి పశుగ్రాసం దగ్ధమైన సంఘటనలు బుధవారం చోటు చేసుకున్నాయి. మండలంలోని అంబట్‌పల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో రైతు వెన్నచెర్ల వెంకటయ్య నిల్వ ఉంచిన ఎండుగడ్డి, వేరు శనగ కుప్పలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ప్రశుగ్రాసం పూర్తిగా దగ్ధమైంది. వ్యవసాయ పనిముట్లు కూడా కాలి పోయిన దాదాపుగా రూ. 50 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. అదే విధంగా మండలంలోని చెన్నంపల్లిలో రైతు చంద్రయ్యకు చెందిన గడ్డి వాముతో పాటు, వేరు శనగ పొట్టు కాలి పోయింది.

తాగునీటి సమస్య రానీయొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌రూరల్: వచ్చే ఎండాకాలం దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వైస్ ఎంపీపీ నిర్మలమ్మ అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అవసరమైన నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన ఎక్సైజ్, ఆర్‌అండ్‌బీ అధికారులకు మెమోలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూనియన్ నాయకుడు బలుస శ్రీరాములు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, బాలగౌడ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను శిక్షించాలి



తెలకపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తెలకపల్లి: సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కఠినంగా శిక్షించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృషిద్, బాలగౌడ్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జింకల ఈశ్వరయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బేషరత్‌గా సీఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గోరటి శివ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఎన్‌ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, విద్యార్థి సంఘం సభ్యులు నరేష్, రాజు పాల్గొన్నారు.

అన్నిమతాలకు సమ ప్రాధాన్యం



కల్వకుర్తిరూరల్: అన్నిమతాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జీడిపల్లిలో ఖాజాబందేనవాజ్ 63వ ఉర్సు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి భావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్, రాములు, నాయకులు సంజీవ్ యాదవ్, కాయతి విజయ్‌కుమార్‌రెడ్డి, జీడిపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం



తాడూరు: పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీడీఓ గంగమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వార్డులను ఆయన పరిశీలించి సమస్యలను గుర్తించారు. రోడ్లు, డ్రెయినేజీ, పరిశుభ్రం, ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, ఇంకుడుగుంతలు, వివిధ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. మరుగుదొడ్ల వినియోగం, కొత్తగా మంజూరైన పనుల పరిశీలన, రాత్రివేళల్లో ఫాగింగ్ చేయడం, వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌తో పాటు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోడేరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ బాలచంద్రసృజన అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పురవీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లపై చెత్త వేయొద్దని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంటి ముందు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవితేజ, సాయిబాబు, సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కొమ్ము దానయ్య, మాజీ వార్డు సభ్యులు రాజు, మిద్దె రామకృష్ణ, పాల్గొన్నారు.

ఎస్‌ఐలకు సన్మానం

సాక్షి, నెట్‌వర్క్: అమ్రాబాద్ నూతన ఎస్‌ఐగా బి నరేష్, లింగాల ఎస్‌ఐగా జగన్‌మోహన్, ఉప్పునుంతల ఎస్‌ఐగా డి లెనిన్‌లు ఆయా పోలీస్‌స్టేషన్‌లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా కల్వకుర్తి ఎస్‌ఐ మాధవరెడ్డి, పెద్దకొత్తపల్లి ఎస్‌ఐ సతీష్‌లను నాయకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



ఎస్పీని కలిసిన అచ్చంపేట సీఐ రవీందర్

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య, కల్వకుర్తి సీఐ నాగర్జున, అచ్చంపేట సీఐగా రవీందర్, వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డిలు బుధవారం ఆయా మండల కేంద్రాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. పలువురు సీఐలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఐస్‌క్రీం సెంటర్‌ల తనిఖీ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పాలమూరు, హైదరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఐస్‌క్రీం, జూస్ సెంటర్‌లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఆయా షాపుల వద్ద అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించనివారిపై చర్యలు ఉంటాయని ఆయన నిర్వాహకులకు హెచ్చరించారు.

రెండు బైకులు ఢీ: ఒకరి పరిస్థితి విషమం

పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ స్టేజీ వద్ద బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల వివరాల ప్రకారం గంట్రావుపల్లి గ్రామానికి చెందిన బోయ శ్రీను మోటారు సైకిల్‌పై పెద్దకొత్తపల్లికి వస్తుండగా, అదేసమయంలో ప్రకాశం జిల్లాకు చెందిన గంజి గణేష్ కొల్లాపూర్ వెళ్తున్నారు. సాతాపూర్‌కు రాగానే రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో బాధితులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులెవరూ పిర్యాదు చేయలేదని ఎస్‌ఐ ప్రదీప్ తెలిపారు.

ఘనంగా రమాబాయి అంబేడ్కర్ జయంతి



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దకొత్తపల్లి కల్వకోలులో..

అచ్చంపేట రూరల్: పట్టణంలోని సమతా సైనిక్ దళ్ కార్యాలయంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి 126వ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధం స్వామి, విజయ్ కుమార్, చెన్నయ్య, రేణయ్యగౌడ్, నరేందర్, రవి, తైలి శ్రీధర్, సురేష్, రవికుమార్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని కల్వకోలులో బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యదర్శి రాఘవేందర్, అంబేడ్కర్ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట రమాబాయికి జేఏసీ, బీసీ సంఘం నాయకులు నివాళులర్పించారు. జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, సందీప్, జంగయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, బాలరాజు, మహ్మద్ అలీ పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..

మన్ననూర్: స్థానిక గ్రంథాలయం ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎన్నికైన నల్లవెల్లి యశ్వంత్‌ను సన్మానించారు. పెర్ముల యశ్వంత్, ఎంపీటీసీ శ్రీనివాసులు, రవి, హరి, ప్రకాష్, లక్ష్మిపతి, కర్ణయ్య, సైదులు, రాజు పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

తెలకపల్లి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కలుకాలువ కట్ట వెంట చెత్తాచెదారాన్ని, ముళ్ళ చెట్లను ప్రజాప్రతినిధులతో కలిసి తొలగించారు. 5వ వార్డులో శ్రమదానంలో భాగంగా వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటయ్య, గ్రామ పంచాయతీ ఈఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నవోదయ పరీక్ష నిర్వహించాలి



బిజినేపల్లి: వట్టెం జవహార్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ సూచించారు. బుధవారం స్థానిక నవోదయ విద్యాలయంలో సూపరింటెండెంట్‌లకు, కేంద్ర పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3745 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారని, మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరీక్షా నిర్వహణ దశలను, జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకిరాములు, పరీక్షా ఇన్‌చార్జ్ భాస్కరచారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

ఉప్పునుంతల: ఇటీవల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ లక్ష్మణ్‌రావును బుధవారం స్థానిక గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ, జెడ్పీటీసీ అనంత ప్రతాప్‌రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు..



కల్వకుర్తిరూరల్: ఇటీవల సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా పదవీ విరమణ పొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ బుధవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని జీడిపల్లిలో మాజీ సర్పంచ్ కల్పన, ఉపసర్పంచ్ ఖాజా, ఎంపీటీసీ శంకర్ నాయక్‌తో పాటు బీఆర్‌ఎస్ మాజీ వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో దారమోని గణేష్, పూరి రమేష్, చరణ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

సేవలు అందించడానికి అవకాశం కల్పించాలి

అచ్చంపేట రూరల్: గత 30 ఏళ్లుగా వైద్య పరంగా ప్రజలకు సేవలు అందిస్తున్న తనకు రాజకీయంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని అచ్చంపేట ప్రముఖ వైద్యుడు సీపీ చైతన్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 3న నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయడానికి తన సతీమణి, తాను దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. వివిధ అవకాశాలు వచ్చినా స్థానికంగానే ఉంటూ సేవలందించామని వివరించారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుదాం

పెంట్లవెల్లి: ప్రతిఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్పెషల్ ఆఫీసర్ విజయ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మంచాలకట్ట గ్రామాన్ని ఆయన సందర్శించారు. అదే విధంగా గ్రామంలోని పలు కాలనీలలో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి అశ్విని, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

21 వరకు రుసుము చెల్లించాలి

కందనూలు: తెలంగాణ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్ష రుసుము ఈనెల 12 నుంచి ఈ నెల 21వరకు చెల్లించవచ్చని జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. అపరాధ రుసుముతో మార్చి 4 వరకు గడువు ఉందని వివరించారు. పూర్తి వివరాలకు సంబంధిత పాఠశాలల కోఆర్డినేటర్లను సంప్రదించాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి

కోడేరు: మండలంలోని ఎత్తంలో పేదలకు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా అన్నారు. బుధవారం తహసీల్దార్ సైదులు గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామసభ ద్వారా 201 మందికి ఇండ్ల స్థలాలు చూపాలని నిర్ణయించినా ఇప్పటి వరకు ఇండ్ల స్థలాలు చూపించలేదని వివరించారు. రాంచంద్రయ్య, శ్రీను, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పులిజాలలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటుకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై గ్రామసభ



మన్ననూర్: ప్రత్యేక పారిశుద్ధ్యం పనుల నిర్వహణలో భాగంగా పనులను గుర్తించేందుకు గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భీముడు పారిశుద్ధ్య పనులు, తాగునీటి సౌకర్యం కల్పనపై చర్చించారు. మురుగు కాలువలు శుభ్రం చేయాలని తీర్మానించారు. ఎంపీటీసీలు రహీం,శ్రీనివాసులు, గ్రామస్తులు వెంకటరమణ, సత్యనారాయణ, శివాజీ, రెహమాన్ పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తాం

కల్వకుర్తిరూరల్: ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

రైతులకు, వ్యాపారులకు వాగ్వాదం



చారకొండ: వేరుశనగ పంట తూకంలో వ్యాపారులు అవకతవకలను పాల్పడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని జూపల్లిలో రైతులు సమావేశం అయ్యారు. వ్యాపారులు అనుసరిసరిస్తున్న విధానాలపై చర్చించారు. వేరుశనగ పంట తూకంలో ఎత్తుకు రెండున్నర కిలోల పైగా కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వ్యాపారులకు, రైతులకు కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వ్యాపారులు తలొగ్గి ఎత్తుకు రెండు కిలోలు తరుగు, రైతులకు కల్లం నుంచి చార్జీలు తోసుకోమని వ్యాపారులు ఒప్పుకున్నారు. సమస్య సద్దుమణగడంతో రైతులు శాంతించారు.

పేకాట స్థావరంపై దాడి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడి చేసినట్లు ఎస్‌ఐ మాధవ రెడ్డి తెలిపారు. ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.4,262 నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

12న ఉపన్యాస పోటీలు

కందనూలు: నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 12న జిల్లా స్థాయిలో పెయింటింగ్, కవిత్వం, పాటలు, ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు సెల్: 9989921105 సంప్రదించాలని కోరారు.

మురుగుకాల్వల పరిశీలన

లింగాల: మండలంలోని అవుసలికుంటలో తహసీల్దార్ ఉమ, అప్పాయపల్లిలో మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మురుగు కాల్వలు, మురుగునీటిని గుంటలను పరిశీలించారు. అవుసలికుంటలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. కార్యదర్శులు చంద్రయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్లేట్లు, వాటర్ బాటిళ్ల వితరణ

లింగాల: మండలంలోని వల్లబాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు బుధవారం అదే గ్రామానికి చెందిన దాత కళాకారుడు పిట్టల లింగస్వామి రూ.5 వేలు విలువ చేసే ప్లేట్లను, వాటర్ బాటిళ్లను వితరణ చేశారు. 50 మంది పేద విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అర్జున్‌గౌడు, ఉపాధ్యాయులు రూప్లనాయక్, నవీన్ పాల్గొన్నారు.

అనంతరాములుకు నివాళి

మన్ననూర్: మాజీ కేంద్ర మంత్రి మల్లు అనంత రాములు వర్ధంతిని బుధవారం మన్ననూర్‌లోని ఓం చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి

మన్ననూర్: సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలిని బంజార సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రామావత్ కోట్యా నాయక్ బుధవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. లంబాడీలు ఆత్మగౌరవ ప్రతీకగా జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు.

జాతీయ రహదారి పనులపై సర్వే



పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరంలో సోమశిల, సిద్దేశ్వరం బ్రిడ్జి నిర్మాణ పనులు, నేషనల్ హైవే 167కే పనులకు సంబంధించి బుధవారం అధికారులు, తహసీల్దార్‌లు పరిశీలించి సర్వే చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులకు సంబంధించిన భూములను, రహదారి కొలతలను పరిశీలించినట్లు తహసీల్దార్ హిమబిందు తెలిపారు. సంబంధిత అధికారులు, సర్వేయర్లతో కలిసి స్థలపరిశీలన చేసినట్లు పేర్కొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



కల్వకుర్తి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై మాట్లాడారు. ఆడపిల్లలపై చిన్నచూపు తగదన్నారు. అనంతరం అమ్మా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద్‌ను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, పాఠశాల హెచ్‌ఎం నిర్మల, వైస్ చైర్మన్ షాహెద్, ఫౌండేషన్ సభ్యులు ప్రకాశ్, సాయి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో వైద్య శిబిరం

చారకొండ: మండల కేంద్రానికి చెందిన చిల్వేరు శ్రీనివాసులుబుధవారం పద్మాశాలి సత్రం ఆవరణంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సత్రం అధ్యక్షుడు సూర్యనారాయణ, మేనేజర్ కృష్ణ, సత్రం సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చిన్నముద్దునూరు పాఠశాలలో

తెలకపల్లి/అమ్రాబాద్: తెలకపల్లి మండలంలోని చిన్నముద్దునూరు ప్రాథమికోన్నత పాఠశాల, పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వయించుకున్నారు.